**New Pattern**

**01T(B)**

# TELUGU, Paper-I

*(First language)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను సూచించు అక్షరాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part - B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, **Part - A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 20***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణం)** (10 మార్కులు) **$20 \times \frac{1}{2} = 10$**

**క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా నున్న బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.**

1. సృష్టి మర్మమును ఎవరు తెలుసుకోగలరు? [ ]

(గీత గీసిన పదమునకు అర్థమును గుర్తించుము.)

(A) పుట్టుక (B) నడవడిక

(C) రహస్యం (D) ఆచరణ

2. రజనీకర బింబమును చూస్తే పిల్లలు ఆనందిస్తారు. [ ]

(గీత గీసిన పదమునకు అర్థమును గుర్తించుము.)

(A) సూర్యబింబము (B) చంద్రబింబము

(C) ప్రతిబింబము (D) ఆకాశం

3. నాట్యములలో కూచిపూడి నాట్యరీతి ప్రత్యేకమైనది. [ ]
(గీత గీసిన పదానికి పర్యాయ పదమును గుర్తించండి.)
(A) పద్ధతి, అలంకారం (B) పద్ధతి, వేషం
(C) పద్ధతి, విధము (D) పద్ధతి, నాట్యం

4. శివుని మూర్థమున గంగ కొలువైనది. [ ]
(గీత గీసిన పదానికి పర్యాయ పదం గుర్తించండి.)
(A) తల, సెల (B) సెల, శిరస్సు
(C) శిరస్సు, చేయి (D) శిరస్సు, తల

5. అనసూయ పతివ్రతలలో శిరోమణి. [ ]
(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించుము.)
(A) మంచి అవయవములు గలది.
(B) చిత్రమైన వర్ణములు గల మెడ గలది.
(C) నీటియందు పుట్టినది.
(D) పతిని సేవించుటయే వ్రతముగా గలది.

6. అపారమైన తీరము గలది. [ ]
(వ్యుత్పత్తిని చెప్పే పదం గుర్తించుము.)
(A) పారాశర్యుడు (B) పారావారం
(C) తాపసుడు (D) కార్ముకం

7. ధీరులు కర్జము పూర్తి చేసేవరకు విశ్రమించరు. [ ]
(గీత గీసిన పదమునకు ప్రకృతిని గుర్తించండి.)
(A) కార్యము (B) కార్యక్రమం
(C) కష్టం (D) కారణం

8. విజ్ఞానం కోసం విహారయాత్రలు చేయాలి. [ ]
(గీత గీసిన పదమునకు వికృతిని గుర్తించండి.)
(A) యంత్రము (B) ప్రయత్నం
(C) జతనం (D) జాతర

9. వ్యవసాయంలో అధిక దిగుబడులకోసం శాస్త్రవేత్తలు ప్రయత్నం చేయాలి. [ ]
(గీత గీసిన పదాలకు నానార్థమును గుర్తించుము.)
(A) కృషీవలుడు (B) కృషి
(C) కర్షకుడు (D) కారణము

10. ప్రజలను పాలించే ప్రభువు దేవతలకు ఱేడు ఇంద్రుడులా ఉండాలి. [ ]
(గీత గీసిన పదానికి నానార్థమును గుర్తించుము.)
(A) భర్త (B) రాజు
(C) శని (D) ధర్మము

11. పురాణ వాఙ్మయమును చదివి అవగాహన చేసుకోవాలి. [ ]
(గీత గీసిన పదానికి సంధి పేరు గుర్తించండి.)
(A) యణాదేశ సంధి (B) వృద్ధిసంధి
(C) జశ్త్వసంధి (D) అనునాసిక సంధి

12. గురుశిష్యులు పూఁదోటకు వెళ్ళారు. [ ]
(గీత గీసిన పదమును విడదీసిన రూపమును గుర్తించండి.)
(A) పూన్ + తోట (B) పూవు + తోట
(C) పూ + తోట (D) పూవు + తోట

13. విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధాసక్తులు కల్గియుండాలి. [ ]
(గీత గీసిన పదము ఏ సమాసమో గుర్తించుము.)
(A) కర్మధారయం (B) బహువ్రీహి
(C) తత్పురుషం (D) ద్వంద్వము

14. అవ్యయీభావ సమాసానికి ఉదాహరణను గుర్తించుము. [ ]

(A) సేవావృత్తి (B) మృదుమధురం

(C) అనుకూలం (D) పదాబ్జములు

15. స, భ, ర, న, మ య, వ ఏ పద్యానికి చెందిన గణాలు? [ ]

(A) శార్దూలం (B) మత్తేభం

(C) చంపకమాల (D) ఉత్పలమాల

16. ఉత్పలమాల పద్యంలో యతిస్థానం గుర్తించండి. [ ]

(A) 14వ అక్షరం (B) 10వ అక్షరం

(C) 13వ అక్షరం (D) 11వ అక్షరం

17. దెసలను కొమ్ము లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం – ఏ పద్యపాదమో గుర్తించండి. [ ]

(A) ఉత్పలమాల (B) శార్దూలం

(C) చంపకమాల (D) మత్తేభం

18. "శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది." – ఇందులోని అలంకారం? [ ]

(A) రూపకం (B) ఉపమ

(C) ఉత్ప్రేక్ష (D) యమకం

19. రెండేసి హల్లుల జంట అర్థభేదంతో వెంటవెంటనే ప్రయోగింపబడినచో ఏ అలంకారమందురు? [ ]

(A) లాటానుప్రాస (B) ఛేకానుప్రాస

(C) అంత్యానుప్రాస (D) వృత్యనుప్రాస

20. యమకాలంకారానికి ఉదాహరణ గుర్తించుము. [ ]

(A) రాజు కువలయానందకరుడు.

(B) మా పొలంలో బంగారం పండింది.

(C) లేమా! దనుజుల గెలవగ లేమా!

(D) శ్రీనాథు వర్ణించు జిహ్వాజిహ్వ.